


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 279 | కర్నూలు | మంగళవారం నవంబర్ 04 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



విలేకరులు కావలెను

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509


## లండన్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ..

### పారిశ్రామిక దిగ్గజాలతో




యూకే/అమరావతి, నవంబర్ 3: వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు లండన్ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం బిజీబిజీగా గడుపనున్నారు. వ్యక్తిగత పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లండన్‌లో వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీకానున్నారు. ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జర్లాడ్‌తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరోప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో భేటీ అవుతారు. రోల్స్ రాయస్ గ్రూప్ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌ను ముఖ్యమంత్రి కలువనున్నారు. అలాగే ఎస్రామ్, ఎమ్రామ్ గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీతోనూ భేటీ అవుతారు. ఆపై శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో సీఎం సమావేశమవుతారు. అనంతరం లండన్‌లోని పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశానికి బ్రిటిష్ హెల్త్ టెక్ పరిశ్రమల అసోసియేషన్ ఎండీ పాల్ బెంటన్, ఏఐపాలసీ ల్యాబ్, ఫిడో టెక్,పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫైన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు హాజరుకానున్నారు. అలాగే ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో లండన్‌లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ కానున్నారు. కాగా.. లండన్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రెండు అవార్డులను అందుకోనున్నారు. 4వ ప్రతిష్ఠాత్మక సంస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ వీసీ, ఎండీ హోదాలో భువనేశ్వరి స్వీకరించనున్నారు.

## పెట్టుబడులు తేవడం..ఉపాధి కల్పించడం



**ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే**
**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ**
**ఏపిని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి**
**ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుకోవాలి**
**విశాఖ సిఐఐ సదస్సుపై నారా లోకేశ్ వివరణ**

అమరావతి,నవంబరు3 పెట్టబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్నలక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణెలి తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో అర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు.

## వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం



**ఇష్టానుసారంగా అరెస్టులతో బెదిరింపులు**
**ఆర్గనైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు**
**పాలన పక్కన పెట్టిచన చంద్రబాబు**
**జోగి రమేశ్ అరెస్టతో పరాకాష్టకు చేరింది**
**మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి**

అమరావతి,నవంబర్3 :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు..

## తప్పుడు స్టేట్‌మెంట్లు తీసకుని జోగి అరెస్ట్

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు**

అమరావతి,నవంబర్3 :వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ప్రతాపరెడ్డిని సెప్టెంబరు 24వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జైలులోనే ఉన్నారు.. చంద్రబాబుపై ఇన్ స్టాలో పొలిటికల్ కామెంట్ పెట్టిన వ్యక్తికి ప్రతాపరెడ్డికి సంబంధం ఉందని అరెస్టు చేశారు.. చంద్రబాబు రైతులను బెదిరిస్తున్నారని ఇన్ స్టాలో ఎవరో పెట్టారు.. 41 రోజులుగా జైలులో ఉంచారు.. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికి రెండు సార్లు పోలీసులు ప్రతాపరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు.. అమ్మాయిల నగ్న వీడియోలతో డబ్బులు సంపాదిస్తున్నట్లు, వైసీపీ నుంచి డబ్బులు వస్తున్నాయని ఒప్పుకోవాలని పోలీసులు ఒత్తిడి చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, అడ్వకేట్ ఉండడం వల్ల అది సాధ్యపడలేదని మాజీ మంత్రి అంబటి తెలిపారు. జోగి రమేష్ ను కూడా ఇలాగే తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని అరెస్టు చేశారు.. చిన్న చిన్న కేసులు పెట్టి వేధిస్తున్నారు.. తుఫాన్ వల్ల పంట దెబ్బతిందని చెబితే నష్టపరిహారం ఇవ్వమని బెదిరిస్తున్నారు.. మా వద్ద ఆధారాలు ఉన్నాయి.. తప్పుడు విచారణలను పోలీసులు మానుకోవాలి.. తప్పుడు స్టేట్మెంట్లు తీసుకునే ప్రయత్నం దుర్మార్గం.. పోలీసులే దౌర్జన్యం చేసి తప్పుడు స్టేట్మెంట్లపై సంతకాలు తీసుకోవాలని చూస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

## కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల సమస్య పరిష్కారం: పవన్ కల్యాణ్

అమరావతి, నవంబరు3 : కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ పెట్టారు. కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వరకు.. మానవ ? వన్యప్రాణుల మధ్య సంఘర్షణ నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి చూపుతోందని పేర్కొన్నారు. ఏపీ సరిహద్దుల్లోని అటవీ పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు చొరబడి చేస్తున్న విధ్వంసాన్ని అరికట్టేందుకు, మానవ ? వన్యప్రాణుల సంఘర్షణను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతిక వ్యవస్థను ఆవిష్కరించిందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్.చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఏఐ (ఎఐ) ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్.ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపుతాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు వ్యవస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు.

## చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..

### 21 మంది మృతి..



చేవెళ్ల: రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ఇద్దరు డ్రైవర్లు సహా 21 మంది దుర్మరణం చెందారు. మరికొందరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు అందులో కూరుకుపోయారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మూడు జేసీబీల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు 15 మందిని బస్సులోనుంచి బయటకు తీశారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.తాండూరు డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తున్నది. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కాలేజీల్లో చదువుతున్నట్లు సమాచారం. బస్సుపై టిప్పర్ పడిపోవడంతో డ్రైవర్ వైపు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ప్రయాణికుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం హృదయవిదారకంగా మారింది. రోడ్డు ప్రమాదంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ఘటనా స్థలానికి అంబులెన్స్‌కు కూడా చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది.

### ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

అమరావతి,నవంబర్3 : రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# సంపాదకీయం

## ఆలోచనా విధానం మారితే చాలు

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో 9 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకర విషయం. క్యూలైన్లలో తోపులాట జరగటం, అదే సమయంలో రెయిలింగ్ విరిగిపోవటం వల్ల ఈ విషాదం జరిగినట్టు సమాచారం. ఘటనాస్థలం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అత్యంత భయానకంగా, విషాదకరంగా ఉన్నాయి. మహాకుంభ మేళా తొక్కిసలాట, దిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట తిరుపతి క్యూ లైన్లలో తొక్కిసలాట, ఆర్సీబీ పరేడ్?లో తొక్కిసలాట నుంచి నేటి శ్రీకాకుళంలో జరిగిన ప్రమాదం వరకు.. ఈ ఏడాది అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా సెలవు దినాల్లో, పండుగ వేళల్లో ఆలయాలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయంగా ఉంటోంది. భారీ సమూహం కదలికలు అదుపుతప్పి.. కిందపడిపోయి, ఉక్కిరిబిక్కిరి అవ్వడం వీటి వల్ల ప్రజల్లో భయం పెరుగుతుంది. చిన్న స్థలంలో ఎక్కువ మంది కదిలేందుకు ప్రయత్నిస్తారు. రద్దీ పెరిగిపోతుంది. గందరగోళం తారస్థాయికి చేరుతుంది. పలు అధ్యయనాల ప్రకారం మన దేశంలో 79శాతం తొక్కిసలాటలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరుగుతుంటాయి! రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నిర్మించిన కట్టడాలు కూలిపోవడం, బ్యారికెడ్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఎంట్రీ–ఎగ్జిట్? చాలా ఇరుకుగా ఉండటం అనుకున్న దాని కన్నా ఎక్కువ మంది వచ్చినప్పుడు లేదా ఎక్కువ మంది రారు అనుకుని తక్కువ మందికి ఏర్పాట్లు చేసినప్పుడు, మేనేజ్? చేసేందుకు తగిన సిబ్బంది లేనప్పుడు, ఎగ్జిట్? పాయింట్లు ఎక్కువగా లేనప్పుడు. ఎవరైనా తప్పుడు వదంతులు వ్యాపించినప్పుడు. షార్ట్? సర్క్యూట్?, లైటింగ్? సరిగ్గా లేనప్పుడు, మంటలను అదుపుచేసేందుకు సరైన సెటప్? లేనప్పుడు గందరగోళం మొదలవుతుంది. వ్యవస్థలు సరిగ్గా ప్లాన్? చేయనప్పుడు, ప్రతిస్పందన ఆలస్యమైనప్పుడు, రియల్? టైమ్? మానిటరింగ్? లేనప్పుడు. పెద్ద సంఖ్యలో జనం గుమికూడినప్పుడు నియంత్రణను కోల్పోవడం, కొన్ని లోపాలు తొక్కిసలాటకు దారితీస్తున్నాయి. మతపరమైన సెంటిమెంట్లు, క్రమశిక్షణ లేకపోవడం, ఒక్కసారిగా జనం పోటెత్తడం వల్ల జన నియంత్రణ కష్టమవుతుంది. శిక్షణ పొందిన సిబ్బంది కొరత, సమన్వయం లేకపోవడం, సెక్టార్ల వారీగా సరిగ్గా మోహరించకపోవడం వంటివి అత్యవసర ప్రతిస్పందన ప్రయత్నాలను అడ్డుకుంటాయి. ఇరుకైన దారులు, బలహీనమైన వంతెనలు, అక్రమ ఆక్రమణలు వంటి అడ్డంకులను సృష్టించి, జనం ఒక్కసారిగా పోటెత్తడానికి దారితీస్తాయి. రియల్ టైమ్ క్రౌడ్ అనలిటిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత జన నియంత్రణ వ్యవస్థలు లేకపోవడం వల్ల సంక్షోభ ప్రతిస్పందన ఆలస్యం అవుతుంది చాలా మంది భక్తులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీని కారణంగా పర్యవేక్షణ లేని జన ప్రవాహం పెరిగి, సామర్థ్యం మించిపోయే సమస్యలు వస్తున్నాయి. తొక్కిసలాట వంటి ఘటనలను నివారించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్?డీఎంఏ) పలు మార్గదర్శకాలను తెలియజేసింది. జన అంచనా, నిర్వహణ: అధికారులు ఆశించిన జన సమూహం పరిమాణాన్ని అంచనా వేయాలి, ప్రవేశ ద్వారాలను నియంత్రించాలి, పాదచారుల రద్దీని క్రమబద్ధీకరించాలి. మౌలిక సదుపాయాలు, భద్రత: పటిష్టమైన బ్యారికేడ్‌లు, అత్యవసర ఎగ్జిట్? మార్గాలు, తగినంత వెంటిలేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. భద్రత, నిఘా: జన సమూహ కదలికలను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని మోహరించాలి. అత్యవసర సంసిద్ధత: తక్షణ ప్రతిస్పందన కోసం వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక యూనిట్లను వ్యూహాత్మకంగా నియమించాలి. భయభ్రాంతులకు లోనవకుండా ఉండేందుకు సైన్‌బోర్డులు, హెల్ప్‌లైన్ నంబర్‌లు, రియల్ టైమ్ డిజిటల్ అప్‌డేట్‌ల ద్వారా హాజరైన వారికి అవగాహన కల్పించాలి. తొక్కిసలాటలను నివారించడానికి వ్యవస్థాపరమైన మార్పులు, సాంకేతికతను జోడించడం చాలా కీలకం. ఇప్పుడు అత్యవసరం. కఠినమైన ముందస్తు నమోదు: ప్రవేశ పరిమితులను నియంత్రించడానికి తప్పనిసరి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను అమలు చేయాలి. అధునాతన ఏఐ పర్యవేక్షణ: రియల్ టైమ్ క్రౌడ్ విశ్లేషణ కోసం, రద్దీని అంచనా వేయడానికి, జన సంచయాన్ని నివారించడానికి ఏఐ, డ్రోన్‌లను ఉపయోగించాలి. జన మనస్తత్వం, అత్యవసర ప్రతిస్పందనలలో నైపుణ్యం ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని, వాలంటీర్లను మోహరించాలి. సెక్టార్ల వారీగా జన నిర్వహణ, వన్–వే కదలిక మార్గాలు, ప్రత్యేక అత్యవసర లేన్లను అమలు చేయాలి. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి తరచుగా తొక్కిసలాట ప్రతిస్పందన డ్రిల్స్‌ను నిర్వహించాలి. నివారణ అనేది చికిత్స కంటే ఉత్తమం!" భవిష్యత్తులో తొక్కిసలాటలు జరగకుండా నిరోధించడానికి చురుకైన జన నిర్వహణ, సాంకేతికత జోడింపు, కఠినమైన నిబంధనలు కీలకం. సమర్థవంతమైన విధానాల అమలు, వివిధ ఏజెన్సీల సమన్వయం ప్రాణాలను కాపాడుతుంది, ప్రజల సమావేశాలను సురక్షితంగా నిర్వహిస్తుంది.

# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

**టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలి**
**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**





కర్నూలు, నవంబర్ 3 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. ×టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలిజగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 365 చదరపు అడుగుల గృహానికి రూ.25,000/- లు, 430 చదరపు అడుగుల గృహానికి రూ.50,000/- చెల్లించాల్సి ఉంటుందని, సగం నగదు చెల్లించిన లబ్దిదారులు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని టిడ్కో అధికారి పెంచలయ్య పేర్కొన్నారు. పూర్తి రుణం పొందిన లబ్దిదారులు నగరపాలక కార్యాలయంలో ఫోటో, ఆధార్ కార్డు ఇవ్వాలని సూచించారు. త్వరలో గృహాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పెంచలయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 1. జొహరపురం రోడ్డున మారుతి హోమ్స్ కాలనీ నందు ఉన్న పెద్ద చెట్టును నాగశ్రీనివాస్, ఖాదర్ వలిలు నరకివేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ది కర్నూలు సిటి గ్రీన్ ఫోర్స్ ప్రెసిడెంట్, రిటైర్డ్ డిఎఫ్ఓలు బి.జయచంద్ర రెడ్డి, కార్యదర్శి వై.రాజేంద్ర ఫిర్యాదు చేశారు. 2. సంతోష్ నగర్ సమీపంలోని విజయలక్ష్మి నగర్ నందు తమ ప్లాట్లు వేసిన డ్రైనేజీ కాలువను మార్పు చేయాలని యజమానులు బోనాల సుధాకర్, అబ్దుల్ రవుఫ్, హరికృష్ణ నాయుడు తదితరులు విన్నవించారు. 3. అబ్బాస్ నగర్ పార్కు నందు జిమ్ పరికరాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎస్.రంగరెడ్డి, జయచంద్ర రెడ్డి కోరారు. 4. 35వ వార్డులో 91 సచివాలయం సమీపంలోని ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, చెన్నమ్మ సర్కిల్ నుండి ఎస్టేట్ వెళ్లే మార్గంలో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు శివప్రసాద్, వెంకటరమణ, తదితరులు విన్నవించారు. 5. గీత ముఖర్జీ నగర్ నందు సచివాలయం కాలనీకి దగ్గర్లో ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని స్థానికులు మహబూబ్, మధు తదితరులు ఫిర్యాదు చేశారు. 6. ఇందిరా గాంధీ నగర్ నందు తమ ఇంటి వద్ద డ్రైనేజీ కాలువ వేయాలని స్థానికుడు నరసింహారెడ్డి కోరారు. 7. రెహ్మత్ నగర్, హైదర్ నగర్ నందు సిసి డ్రైన్ నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, స్థానికులు ఉదయ్, సుధాకర్, యూసఫ్ విన్నవించారు.

# నంద్యాల జిల్లా వారికి 23న భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

**తి.తి.దే.ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్**






కర్నూలు, నవంబర్ 3 (శ్రీచక్ర): గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న భగవద్గీత కంఠస్థ పఠణ పోటీలలో భాగంగా ఈ సంవత్సరము నంద్యాల జిల్లాకు గాను ఈనెల 23వ తేదీన డోన్ పట్టణంలోని శ్రీసుధా విద్యాసంస్థల నందు పోటీలు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి కర్నూలు నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానములు కళ్యాణ మండపం నందు ఆవిష్కరించారు. విద్యార్థులకు బాల్యం నుండే భగవద్గీత నేర్పడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరగడంతోపాటు, మనోధైర్యం కూడా పెరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు "ప్రతి ఇంటా భగవద్గీత - ప్రతి నోటా భగవద్గీత" అని సంకల్పించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పోటీల విధివిధానాలు మూడు విభాగాలుగా నిర్వహించనున్నారని, 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము మొత్తం 27 శ్లోకాలు, 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగము మొత్తము 24 శ్లోకాలు, 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వారికి "నిత్యజీవితంలో భగవద్గీత - భావ విశ్లేషణ" అనే అంశంపై ఈ పోటీలు నంద్యాల జిల్లాకు, కర్నూలు జిల్లాకు విడివిడిగా పోటీలు నిర్వహించబడునని, త్వరలో కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న పోటీల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రతి విభాగం నుండి విజేతలను గుర్తించి వారికి ప్రథమ బహుమతి రూ1116-00, ద్వితీయ బహుమతి రూ816-00, తృతీయ బహుమతి రూ516-00 అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కళ్యాణ మండపం మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, లలితకళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మద్దికుంట రాంభూపాల్ రెడ్డి, ఆవోపా నాగేశ్వరరావు, గోదాగోకులం బృందం, తరిగొండ వెంగమాంబ సేవాసమితి పి. నీలిమ, యోగామాష్టర్ బి. జయలక్ష్మి, శ్రీరామపట్టాభిషేక మహోత్సవ సమితి ప్రతినిధులతో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్యలు ఉండకూడదు

**గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి**
**అర్జీల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
**రైతుల సమస్యల గురించి ముందుగానే తెలియచేయాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, నవంబర్ 03 (శ్రీచక్ర): గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్యలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి త్రాగునీరు, శానిటేషన్, వ్యవసాయం, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీస్ లు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యల గురించి పత్రికల్లో వ్యతిరేక వార్తలు వస్తున్నాయని, అలా రాకుండా ముందుగానే సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యనిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) నుండి ప్రతిరోజూ జిల్లాల వారీగా పి.జి.ఆర్.ఎస్ అర్జీల పరిష్కారాన్ని పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు..అర్జీలకు సంబంధించి సమయం ఉందని నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, వచ్చిన వెంటనే చూడాలన్నారు.... జిల్లా అధికారులే అర్జీదారులతో నేరుగా ఫోన్ చేసి మాట్లాడాలని, అర్జిదారులకు ఎండార్స్మెంట్ ను వాట్సప్ ద్వారా పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... సరైన విధంగా పరిష్కారం ఉండాలన్నారు. మర్యాదగా మాట్లాడాలని, ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేయడం ఉండకూడదన్నారు. రెవెన్యూ శాఖ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి కర్నూలు ఆర్డీఓ 8, పత్తికొండ ఆర్డీఓ 7, ఆదోని సబ్ కలెక్టర్ 4, సర్వే ఏడి 2, కలెక్టరేట్ ఏ ఓ 2, జి జి హెచ్ 1, పిడి డి ఆర్ డి ఏ వద్ద 1, సివిల్ సప్లైస్ వద్ద 1 అర్జీలు పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖలకు సంబంధించి రైతులకు ఎక్కడా నష్టం కలగకూడదని, ఎక్కడ ఏ సమస్య ఉందో తనకు ముందే చెప్పాలని కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. చీడ పీడలు, పంట నష్టం, మార్కెటింగ్, రైతులకు సంబంధించి ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పత్రికల్లో చూసి తెలుసుకునే విధంగా ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. క్రాప్ ఎన్యూమరేషన్, క్రాప్ బుకింగ్ పక్కగా జరగాలన్నారు.. పత్తి కి సంబంధించి ప్రతి రోజు ధరలు ఎంత ఉన్నాయనే వివరాలు ఇవ్వాలని కలెక్టర్ మార్కెటింగ్ ఏడిని ఆదేశించారు. రైతులు సహజ వ్యవసాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఒకటే పంట రకం సాగు చేయకుండా 2 , 3 రకాల పంటలు సాగు చేయడంతో పాటు పాడి పశువులను పెంచే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని తద్వారా రైతులకు లాభం చేకూరుతుందనే విషయం గురించి రైతులలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మొంథా తుఫాన్ లో భాగంగా డ్రెయిన్ల క్లీనింగ్, పారిశుధ్యం నిర్వహణ తదితర అంశాలకు సంబంధించి గ్రామ వార్డు సచివాలయాలకు వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు... కౌశలం సర్వే కి సంబంధించి పెండింగ్ లో ఉన్న సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. హౌస్ హోల్డ్ ఈ కె వై సి, వాహన ఆధార్ సీడింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..మొదలు, మున్సిపల్ కమిషనర్ లు, నియోజకవర్గ మండల స్పెషల్ అధికారులు ర్యాండమ్ గా సచివాలయాలను తనిఖీ చేయాలని, తద్వారా సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరు బాగుంటుందని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా తనిఖీ చేసే సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ విధంగా పురోగతిలో ఉన్నాయి అనే అంశంపై కూడా సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని, తనిఖీ చేయని వారికి నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర

మంగళవారం నవంబర్ 04 2025

# ప్రకృతి వ్యవసాయం తో రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ

## రైతులు రెండు,మూడు రకాల పంటలు సాగు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కర్నూలు, నవంబర్ 03 (శ్రీచక్ర): ప్రకృతి వ్యవసాయం తో రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉద్యానవన భవనంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ట్రైనీ ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు 5 రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం అంటే తనకు చాలా ఇష్టమని తను కూడా పదవీ విరమణ పొందిన అనంతరం వ్యవసాయం చేస్తానని కలెక్టర్ తెలిపారు.. వైజాగ్ లో తాను జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో సహజ వ్యవసాయం ఎక్కువగా అరకు, పాడేరు ప్రాంతాలలో బాగా ప్రోత్సహించడం జరిగిందన్నారు.. సహజ వ్యవసాయం ద్వారా పండించిన పంట ఉత్పత్తులు చాలా కాలం నాణ్యతతో ఉంటాయన్నారు.. అంతే కాకుండా సహజ వ్యవసాయం ద్వారా ఆదాయం ఖచ్చితంగా వస్తుందన్నారు... ప్రజలందరూ ఆహారం కొరకు రైతుల మీద ఆధారపడి ఉంటారని, రైతులు పంటను పండించడానికి భూమి మీద ప్రకృతి మీద ఆధారపడి ఉంటారన్నారు... అటువంటి భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతుల మీద ఉందన్నారు..పురుగుమందులు, ఎరువులు ఎక్కువగా ఉపయోగించడం వల్ల భూమి దెబ్బ తింటుందన్నారు.. రసాయన ఆధారిత వ్యవసాయ పద్ధతుల వలన నేల సారవంతం తగ్గిపోతుందని, సహజ వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం తోపాటు రైతులు తక్కువ వ్యయంతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు..ఇక్కడ హాజరైన వారు కచ్చితంగా వారి గ్రామాలలో ఉండే రైతులతో సహజ వ్యవసాయం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాను కర్నూలు జిల్లాకు వచ్చి కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉల్లి సమస్యను ఎదుర్కోవడం జరిగిందన్నారు.. గత సంవత్సరం ఉల్లికి డిమాండ్ బాగా వచ్చి ధర బాగా వచ్చిందని, అందువల్ల ఈ సారి కూడా ఉల్లి పంట ఎక్కువగా సాగు చేశారన్నారు. ఉల్లి పంటను రైజ్డ్ బెడ్స్ (ఖీజీతిబవట ఃవటబ) పద్ధతిలో సాగు చేయాలని, ఈ విధానం ద్వారా భారీ వర్షాలు , నీటి నిల్వల కారణంగా పంట నష్టం జరగకుండా ఉంటుందన్నారు.. ఈ పద్ధతిలో సాగు చేయనందున రైతులు ఉల్లి పంట నష్టం ఎదుర్కోవల్సి వచ్చిందన్నారు.. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు విత్తనాలు ఏ విధంగా వాడాలి అనే విషయాలను చెబుతున్నారని, రైతులు జాగ్రత్తగా శ్రద్ధగా సూచనలు విని వాటిని పాటించాలన్నారు. రైతులు ఒకటే పంట రకం వేయకుండా 2, 3 రకాల పంటలు సాగు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు... ఒకటే పంట రకం సాగు చేసి దాని మీద ఆధారపడడం వల్ల నష్ట పోయే అవకాశం ఉంటుందన్నారు... అంతే కాకుండా పాడి పశువులను పెంచుకొని ఆదాయం మరింత పెంచుకోవాలన్నారు.. పాడి పశువుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం రుణాల అవకాశం కూడా కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఇంచార్జి ఉద్యాన శాఖ అధికారి మదన్ మోహన్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, ఏపీసిఎన్ఎఫ్ డిపిఎమ్ మాధురి తదితరులు పాల్గొన్నారు..

## విభిన్న ప్రతిభావంతులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, నవంబర్ 03 (శ్రీచక్ర): విభిన్న ప్రతిభావంతులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం నందు విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు టచ్ ఫోన్, వీల్ చైర్ లు, ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, నవంబర్ 3 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలు , మిలిటరి కాలనీ దగ్గర ఉన్న కరెంట్ సబ్ స్టేషన్ ఆఫీసులో కరెంట్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నంద్యాలకు చెందిన దుర్గప్రసాద్ డబ్బులు తీసుకొని మోసం చేశాడని , నాకు ఇవ్వాల్సిన రూ. 1 లక్ష 80 వేలు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని కర్నూలు మండలం , నూతన పల్లెకు చెందిన లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. నా హోండా షైన్ ద్విచక్ర వాహనం ను కర్నూలు ఔట్ డోర్ స్టేడియం దగ్గర తెలియని వ్యక్తి దొంగలించారని , ఆచూకి తెలియడం లేదని , నా బైక్ ను వెతికించి ఇప్పించి న్యాయం చేయగలరని కర్నూలు మండలం , ఈ. తాండ్రపాడు గ్రామానికి చెందిన బొల్లెద్దుల వెంకటసాయి క్రిష్ణ ఫిర్యాదు చేశారు. నా పొలంలో పండించిన 220 ప్యాకెట్ల పత్తి ని ఎత్తుకెళ్ళిన వారి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని దేవనకొండ మండలం, ఆలారు దిన్నె గ్రామంకు చెందిన వీరభద్ర ఆచారి ఫిర్యాదు చేశారు. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో పని చేస్తున్న మా అమ్మ ఆచూకి తెలియడం లేదని, ఆచూకి తెల్పి న్యాయం చేయగలరని ప్రకాశం జిల్లా , కంబం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. మాది ప్రేమ వివాహం, నా భర్త నుండి నాకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలని కర్నూలు మండలం, ఈ . తాండ్రపాడు గ్రామానికి చెందిన రాజకూమారి ఫిర్యాదు చేశారు. కర్నూలు షరాఫ్ బజార్ లో ఉన్న నగేష్, ప్రవీణ్ అనే వ్యక్తులు 22 తులాల బంగారం తాకట్టు పెట్టించుకుని రూ. 10 లక్షలు అప్పుగా ఇచ్చారు. వడ్డీతో సహా అప్పును తిరిగి చెల్లించడానికి 3 నెలలకు షాపు దగ్గరకు వెళ్ళితే షాపు మూసి వెళ్ళి పోయారని ఇప్పటివరకు ఆచూకి తెలియడం లేదని కర్నూలు , అశోక్ నగర్ కు చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐలు శివశంకర్, ఇబ్రహీంలు పాల్గొన్నారు.


# సమిష్టి కృషితో కుష్టి వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




కర్నూలు, నవంబర్, 03 (శ్రీచక్ర): సమిష్టి కృషితో కుష్టి వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కుష్టు వ్యాధి గ్రస్తులకు గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించి జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహల గురించి అవగాహన కల్పించి, జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపయిన్ (ఎల్సీడీ) ద్వారా 14 రోజులపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. అలాగే కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవ అందించడం ద్వారా వ్యాధిని అరికట్టి, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. కాబట్టి జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో 02 నుండి 06 సంవత్సరాల వయసు పిల్లలకు మరియు జిల్లాలోని అన్ని పాఠశాలలో పిల్లలను, అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి , వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ ,పట్టణ వార్డులలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించే కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేస్తూ పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా సమన్వయ కమిటీ సభ్యుల సమక్షంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని తెలియజేసే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా కుష్టు మరియు ఎయిడ్స్, టీ.బి. అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ కుష్టు వ్యాధి లక్షణాలు తెలియజేస్తూ మల్టీ డ్రగ్ థెరపీ చికిత్స ద్వారా కుష్టు వ్యాధి త్వరగా నయం అవుతుందని తెలియజేస్తూ, ఈ మందులు ప్రతి ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తాయని తెలియజేస్తూ అలాగే 2027 నాటికి కుష్టు రహిత దేశంగా మారుద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పి లీనారెడ్డి, టి. హెచ్ వార్డు వైద్య అధికారి , రెడ్డి బాబు, పి.టి , డిప్యూటీ పారామెడికల్ అధికారులు , టి. చంద్రశేఖర్ రెడ్డి, వై. సుబ్రహ్మణ్యం, మరియు జిల్లా కుష్టు నివారణ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# 25 ఏళ్ళ యువతికి నిరంతరంగా మూత్రం లీకేజీ నయం చేసిన కిమ్స్ కర్నూలు వైద్యులు

## హిస్టరెక్టమీ అనంతరం యువతికి మూత్రం లీక్! నెలలుగా శారీరక, మానసిక బాధలు మూత్రాశయం-యోని మధ్య మూడు ఫిస్టులాలు



కర్నూలు, నవంబర్ 3 (శ్రీచక్ర): గర్భాశయంలో ఫైబ్రాయిడ్ ఏర్పడడంతో పాతికేళ్ల వయసులోనే బేతంచర్లకు చెందిన ఓ యువతికి హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఫైబ్రాయిడ్ కారణంగా ఆమెకు తరచు రక్తస్రావం అవుతుండడంతో ఆ శస్త్రచికిత్స తప్పలేదు. అప్పటికే పెళ్లయ్యి ఇద్దరు పిల్లలు కూడా ఉండడంతో దానికి కుటుంబసభ్యులు కూడా అంగీకారం తెలిపారు. అయితే, హిస్టరెక్టమీ చేసిన తర్వాత ఆమెకు తరచు మూత్రం లీక్ అవ్వడం మొదలైంది. దీనివల్ల ఆమె ఎక్కడకూ బయటకు వెళ్లలేకపోవడం, తరచు దుర్వాసనతో శారీరకంగా, మానసికంగా తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు రెండు నెలల తర్వాత కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ వై.మనోజ్ కుమార్ ఆమెకు ఒక సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి, పూర్తి ఊరట కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. నంద్యాల జిల్లా బేతంచర్లకు చెందిన పాతికేళ్ల యువతికి తప్పనిసరి పరిస్థితిలో హిస్టరెక్టమీ చేయాల్సి వచ్చింది. అయితే, ఆ తర్వాతి నుంచి ఆమెకు మూత్రం లీక్ అవుతుండడంతో మా వద్దకు వచ్చారు. ఇక్కడ ఆమెకు సీటీ సిస్టోగ్రఫీ లాంటి కొన్ని పరీక్షలు చేస్తే.. ఆమెకు మూడు వెసికోవెజైనల్ ఫిస్టులాలు ఏర్పడ్డాయని తెలిసింది. ఇవి మూత్రకోశానికి, యోనికి మధ్యన ఏర్పడతాయి. శస్త్రచికిత్స కారణంగా ఏర్పడిన ఈ ఫిస్టులాల వల్లే ఆమెకు మూత్రం లీక్ అయ్యే సమస్య తలెత్తింది. ఇలా జరగడం వల్ల రోగులు సమాజానికి, తమ కుటుంబసభ్యులకు కూడా దూరమై, క్రమంగా ఆత్మవిశ్వాసం కోల్పోతారు. బయటకు రావడానికి ఇబ్బంది పడతారు. ఈ కేసు సంక్లిష్టమైనది. ఎందుకంటే మూడింటిలో ఒక ఫిస్టులా మూత్రనాళానికి చాలా దగ్గరగా ఉంది. అందువల్ల దాని మరమ్మతును అత్యంత జాగ్రత్తగా, కచ్చితత్వంతో చేయాల్సి ఉంటుంది. దానికితోడు మొదటి శస్త్రచికిత్స జరిగిన తర్వాత కణజాలాలు స్థిరపడేందుకు కనీసం మూడు నెలలు ఆగాల్సి ఉంటుంది. వాళ్లు రెండు నెలల తర్వాత మా వద్దకు వచ్చారు. దాంతో మరో నెలరోజులు ఆగమని చెప్పి, ఆ తర్వాత శస్త్రచికిత్స చేపట్టాం. ఈ శస్త్రచికిత్సలో మూత్రాశయాన్ని, యోనిని వేరు చేసి, దెబ్బతిన్న భాగాలను శుభ్రపరచి, కొత్త పొరలతో పునర్నిర్మాణం చేశాం. అత్యంత కచ్చితత్వం, జాగ్రత్తలతో మూడు ఫిస్టులాలనూ మూసేశాం. శస్త్రచికిత్స తర్వాత రోగి బాగా కోలుకున్నారు. మొత్తం క్యాథెటర్లు, ట్యూబులు కూడా తీసేసి ఆమెను డిశ్చార్జి చేశాం. ఇప్పుడు మూత్రం లీకేజి లేకపోవడంతో ఆమెకు పూర్తి ఆత్మవిశ్వాసం వచ్చింది. ఇంతకుముందు కంటే ఎంతో సంతోషంగా ఉన్నారు. వెసికో వెజైనల్ ఫిస్టులా అనేది మహిళల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసే సమస్య. ఇది కేవలం శారీరక సమస్య కాదు, సామాజిక అవరోధం కూడా. సమయానికి గుర్తించి సరైన చికిత్స చేస్తే పూర్తిగా నయం అవుతుంది. ఈ రోగి మళ్లీ సాధారణ జీవితానికి రావడం మా మొత్తం బృందానికి గొప్ప సంతృప్తినిచ్చింది" అని డాక్టర్ వై. మనోజ్ కుమార్ వివరించారు.

# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు, నవంబర్ 03 (శ్రీచక్ర): ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి రోజు లాగిన్ ఓపెన్ చేసి, అర్జీకి సంబంధించిన అర్జీ దారుతో కింది స్థాయి సిబ్బంది కాకుండా జిల్లా అధికారులే ఓపిగ్గా మాట్లాడి, వివరాలు తెలుసుకొని పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ కాకుండా సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీ ని గడువు దాటే వరకు పరిష్కరించకుండా ఉండకూడదన్నారు.. ఆడిట్ ప్రక్రియ వంద శాతం చేయాలని, సీఎం వో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
మంగళవారం నవంబర్ 04 2025

## కర్నూలు డీఎస్పీ ఎదుట విచారణకు హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె. శ్యామల



కర్నూలు, నవంబర్ 3 (శ్రీచక్ర): కర్నూలు డీఎస్పీ ఎదుట విచారణకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె. శ్యామల హాజరయ్యారు. సోమవారం ఆమెకు వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అండగా నిలిచారు. కర్నూలు నగరంలో చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటనలో కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారం పోస్టులు చేశారని 27మందిపై వైఎస్ఆర్సిపి నాయకులు మరియు సోషల్ మీడియా వాళ్ళపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంపై కర్నూల్ లో డీఎస్పీ కార్యాలయానికి విచారణకు హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె. శ్యామల, వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్ రెడ్డి, సి.వి రెడ్డి హాజరయ్యారు..కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. ఈ అక్రమ కేసులకు భయపడేది లేదని పార్టీ నాయకులకు దిశనిర్దేశం చేశారు..వీరితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ ,






ఎమ్మిగనూరు, నవంబర్, 3 (శ్రీ చక్ర ):– ఎమ్మిగనూరు డిపో మేనేజర్ నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులకు వ్యతిరేకంగా డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో ఎమ్మిగనూరు డిపోలోని ఎంప్లాయిస్ యూనియన్ వారికి అనుకూలంగా నడుచుకుంటూ ఒకే యూనియన్ కు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని డిపో మేనేజర్ కు వ్యతిరేకంగా ఆర్టీసీ డిపో ఎదుట ఎర్రబ్యాడ్జీలతో ఉద్యోగానికి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ డిపో అధ్యక్షులు ఎస్.ఎం.రఫీక్ మాట్లాడుతూ డిపో మేనేజర్ గత రెండు సంవత్సరాలైనా కొత్త చాటు వేయక, డ్రైవర్లను,కండక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఆర్టీసీ డిపో ఎడిసి.రాజు డిపో మేనేజర్ కు ఏజెంట్గా పని చేస్తున్నారని ఆన్ కాల్ డ్రైవర్లకు అనుకూలంగా ఉంటూ రెగ్యులర్ డ్రైవర్లను, కండక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రెగ్యులర్గా పనిచేసే డ్రైవర్లకు, తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని పలుమార్లు డిపో మేనేజర్ కు తెలిపిన కూడా ఏడీసీ రాజు పై చర్యలు తీసుకోకుండా మొండి వైఖరిని అవలంబిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెహికల్ కండిషన్ను మెరుగుపరచమని అడిగిన మెకానిక్ మహేశ్వర్ రెడ్డిని పనిచేయకుండానే హాజరు వేస్తూ అతనిని ఏఎంఎఫ్.ఆంజనేయులు, డిఎం ఇద్దరు కలిసి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించకపోతే ఎన్ఎంయు ఎమ్మిగనూరు డిపోలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు డిపో మేనేజరే బాధ్యత వహించాలని హెచ్చరించారు.డిపో కార్యదర్శి ముస్తాక్ మాట్లాడుతూ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కు అనుకూలంగా పనిచేయడం మానాలని, వెంటనే ఏ డి సి సఫ్లింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సహాయ కార్యదర్శి సురేష్ బాబు, టీ. సి. వెంకటేశ్వర్లు, ఖాజావలి, సాదిక్, లలితమ్మ, సలీమా బేగం, మంజుల, ఇస్లాం, కె. ఎం. సాహెబ్, రంగడు, శ్రీనివాసులు, గ్యారేజ్ కార్యదర్శి భాస్కర్, మహేష్, జి.వీరేష్, తిమ్మప్ప,ఎలక్ట్రిషన్ రాజ్ కుమార్, కంచన్న తదితరులు పాల్గొన్నారు. సోమవారం కదా

## రబీ పంటలకు తుంగభద్ర డ్యాం నుండి ఎల్ ఎల్ సి కి మార్చి నెల వరకు నీటిని విడుదల చేయాలి,




ఎమ్మిగనూరు, నవంబర్, 3 (శ్రీ చక్ర):– కర్నూలు జిల్లాలోని రైతులకు అధిక వర్షాల వల్ల ఖరీఫ్ సీజన్లో పత్తి,మిర్చి పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో కాబట్టి రెండవ పంటకు రబీ సీజన్లో తుంగభద్ర డ్యాం నుండి ఎల్ఎల్సీకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆదోనిలో జరిగిన తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటీ సమావేశంలో ప్రసంగించడం జరిగినది.ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల అన్నదాతలు చాలా తీవ్రంగా నష్టపోయారని,కాబట్టి రెండో పంటకు ఎల్ ఎల్ సి ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడవలసిందిగా డిమాండ్ చేయడం జరిగినది. ఎల్ ఎల్ సి కాలువకు నీరు అందించడం ద్వారా తాగునీటి,సాగునీటి అవసరాలు తీరుతాయని,వలసలను కూడా నివారించడం జరుగుతుందని తెలిపారు.కాబట్టి రెండో పంటకు తప్పనిసరిగా ఎల్ ఎల్ సి కాలవకు నీటిని విడుదల చేయాల్సిందిగా కోరడమైనది. తుంగభద్ర ప్రాజెక్టుకు గేట్లు నిర్మించుటకు కొరకు డిసెంబర్ ఆఖరి నాటికి నీరు ఆపేస్తాం అంటున్నారని, గేట్లు పెట్టడానికి మూడు నెలల సమయం కావాలంటున్నారు. కాబట్టి అలాంటప్పుడు ఇప్పుడే మార్చి నెల ఆఖరి వరకు నీటిని విడుదల చేసి, కావాలంటే ఖరీఫ్ పంటకు ఆగస్టు నెలలో ఎల్ ఎల్ సి కాలువకు నీటిని వదిలిన పరవాలేదు అని మాట్లాడడం జరిగినది.కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోను మార్చి ఆఖరి వరకు నీటిని అందించి రెండో పంట వేసుకోవడానికి తీర్మానం చేశారు. ఈ విషయమై రేపు కలెక్టర్ ని, త్వరలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి కర్నూలు జిల్లాలోని అన్నదాతల పడుతున్న అష్ట కష్టాలను పైన పేర్కొన్న ప్రతి ఒక్క సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కర్ణాటక ప్రభుత్వంతో కూడా మాట్లాడి మార్చి నెల ఆఖరి వరకు ఎల్ఎల్సి కి నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకొని కర్నూలు జిల్లా ప్రాంత రైతులను కాపాడవలసిందిగా కోరడమైనదని తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువ డిసి చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఎందుకు

## టీడీపీ సీనియర్ నాయకులు పల్లెమల్లు.వెంకటకృష్ణా రెడ్డి,బందెల రఘురామ్ ఆధ్వర్యంలో...,కోట తహసిల్దార్ కే.జే జే రావు కు ఘనంగా సన్మానం...,




కోట నవంబర్ 3 (శ్రీ చక్ర): మొంతా తుఫాన్ కు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా అవార్డు అందుకున్న కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావు కు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ కే.జయ జయ రావు ను పలువురు టిడిపి నాయకులు, పలువురు జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ అందజేసి పూలమాలలు,శాలువాలుతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం టిడిపి నాయకులు బందెల.రఘురామ్ , పల్లెమల్లు.వెంకటకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ కోట మండలంలో మొంతా తుఫాను సందర్భంగా అధికారులను,ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రభుత్వం స్పందించి మొంతా తుఫానుకు అవార్డును దక్కించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పల్లెమల్లు.వెంకట కృష్ణారెడ్డి,బందెల. రఘురామ్,చల్లా. భాష,బూచి. సుబ్రహ్మణ్యం,బై నమూడీ.పెంచల స్వామి,మండల సర్వేయర్ గోపిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## కోట తాహసిల్దార్ కే.జే జే రావు ను ను సన్మానించిన జర్నలిస్టులు



కోట నవంబర్ 3 (శ్రీ చక్ర): కోట మండలంలోని తాహసిల్దార్ కటారి. జయ జయ రావు ఇటీవలన తుఫాన్ సందర్భంగా మండలంలో విస్తృతంగా పర్యటించి ఓ ప్రక్క అధికారులను,మరో ప్రక్క ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో కోట మండలంలోని పలువురు జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పూలవమాలలు,శాలువాలులతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అంతేకాకుండా కోట మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు గొర్రెపాటి.కోటయ్య మాట్లాడుతూ ఎలాంటి మరెన్నో అవార్డులను పొందాలని కోట తాహసిల్దార్ కటారి.జయ జయ రావును కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి గొర్రెపాటి.కోటయ్య,సాక్షి విలేఖరి యాకసిరి.మధు,బీసీఎన్ విలేఖరి దాసి.రాజేష్ ,ఆంధ్రప్రభ విలేఖరి పురిణి.మురళి,విశాలాంధ్ర విలేఖరి మల్లికార్జున్ రావు,ఎస్ఎస్ఎన్ న్యూస్ ఛానల్ కోడూరు.రాము,ప్రజాశక్తి విలేఖరి మోహన్,తదితరులు ఉన్నారు

# పలు కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్





కోట నవంబర్ 3 (శ్రీ చక్ర): కోట పట్టణంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ నందు 3 లక్షల రూపాయలతో నిర్మించిన ఫిష్ మార్కెట్ ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమక్షంలో ఎన్ డి సీ సీ బి ప్రెసిడెంట్,పి ఏ సీ ఎస్ అధ్యక్షులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేశారు.అదేవిధంగా పొదుపు లక్ష్మి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సొసైటీ బ్యాంక్ ను ఎమ్మెల్యే సమక్షంలో నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ చిల్లకూరు.దశరథ రామి రెడ్డి రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది.కోట పట్టణం శ్యామ సుందర పురం లో 60 లక్షల రూపాయలతో నిర్మించిన స్వర్గధామం (హిందూ స్మశానా వాటిక) ను తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,మాజీ ఎంపిపి నల్లపరెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మద్దాలి. సర్వోత్తమ్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి,వాకాడు ఏ ఎమ్ సీ చైర్మన్ మర్రి ప్రమీల చేతులు మీదుగా ప్రారంభించారు.అంతేకాకుండా ముస్లిం స్మశాన వాటికను ఎమ్మెల్యే ను షేక్ జలీల్ అహ్మద్ అడగగా తక్షణమే స్పందించి తప్పకుండా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కోట హరిజనవాడలో కూడా స్మశాన వాటికను ఎమ్మెల్యే ను వాకాడు ఏ ఎమ్ సీ చైర్మన్ మర్రి.ప్రమీల అడగగా ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా చేస్తానని తెలిపారు.అనంతరం మొంతా తుఫాన్ కు విధులు పట్ల అంకితభావంతో పనిచేసినందుకు ఉండవల్లి సీఎం క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు చేతుల మీదగా కోట తాహసిల్దార్ కటారి. జయ జయ రావు గారు అవార్డును అందుకున్న సందర్భంగా వారిని ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్,కోట మండలం టీడీపీ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ అధ్యక్షులు నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్. జలీల్ అహ్మద్,మాజీ ఎంపిపి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మద్దాలి.సర్వోత్తమ్ రెడ్డి,కనుపూరు ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ చిల్లకూరు.దశరథ రామ్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కొకర్ల.మధు యాదవ్,రైతు విభాగ కార్యనిర్వ కార్యదర్శి నెల్లూరు. మోహన్ రెడ్డి,ఏ ఎమ్ సీ చైర్మన్ మర్రి.ప్రమీల,ఎంపీటీసీ సభ్యులు దారా.సురేష్,శంషుద్దీన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుమల శెట్టి.కోటేశ్వరరావు,ఏ ఎమ్ సీ డైరెక్టర్ సిద్దపరెడ్డి.పోలమ్మ, వాకా.విజయభాస్కర్ రెడ్డి,బందెల రఘురామ్,పల్లెమల్లు వెంకటకృష్ణా రెడ్డి,తల్లం.శ్రీనివాసులు,సుహాసిని, చిట్టి,నంద మోహన్,నీలు,ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, అనూక్,వేణు,గురునాథం, తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ మిూజూరు మధు బాబు, నీలేష్ మండల అధికారులు,తదిరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను అభినందించిన ఎంపిటిసి నారాయణ,టీడీపీ నాయకులు చంద్రశేఖర్






కోట నవంబర్ 3 (శ్రీచక్ర):కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కటారి జయ జయ రావు కు ముంతా తుపాన్ సందర్భంగా ఉండవల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం చేతులు మీదుగా అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే.జే జే రావు కు నెల్లూరుపల్లి కొత్తపాలెం ఎంపిటిసి యానాటి. నారాయణ,వి ఆర్ ఓ వెంకట రమణయ్య లు కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి పండ్లు అందజేశారు.అదేవిధంగా చిట్టేడు గ్రామానానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ కూడా తహసీల్దార్ ను కలిసి పూలమాల,శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## శ్రీ మఠంలో ద్వాదశి వేడుకలు స్వర్ణపల్లకిలో మృతిక బృందావనం



మంత్రాలయం, నవంబర్ 3,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ద్వాదశి వేడుకలు పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థుల అధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ద్వాదశి ని పురస్కరించుకుని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసి వివిధ పుష్పాలతో అలంకరణ చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవతలకు పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు పూజలు చేసి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మృతిక బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి పూజలు చేసి మఠం ప్రాకారంలో ఊరేగించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా దేవత మంచాలమ్మను దర్శించుకుని , రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు భక్తులకు మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.



## హసన్ బాధలో భారీ అన్న సమారాధన శివాలయంలో పోటెత్తిన భక్తులు





రామచంద్రపురం,నవంబర్ 3( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని చింతపల్లి చిన వెంకరెడ్డి కుమారుడు చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్ (సతీష్) నాగదేవి దంపతుల సౌజన్యంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయ అర్చకులు ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్ దేవీ దంపతులు స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అన్న సమారాధన దాత చిన వెంకటరెడ్డి పరమహంస దంపతులు,నాగ సత్య సూర్య శివప్రసాద్ దేవీ దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు,చోడిశెట్టి వీరభద్రరావు,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,బొల్లం సత్తిరాజు, వార్డు సభ్యులు రాంబాబు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రిలో విశ్రాంతి భవనాన్ని ప్రారంభం.





రామచంద్రపురం, నవంబర్ 3 (శ్రీచక్ర) రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల విశ్రాంతి భవనాన్ని మంత్రి సుభాష్ తండ్రి సత్యం, పురపాలకసంఘం ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు ప్రారంభించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆస్పత్రికీ వచ్చే రోగుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ కరీం ను వాసంశెట్టి సత్యం, గాదంశెట్టి శ్రీదేవీలు ఈసందర్భంగా అభినందించారు. సామాజికసేవలో ముందుండే అబ్దుల్ కరీంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. గతంలో కూడ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లింల శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాలలో వంటగది, ఉర్దూ పాఠశాల భవనాన్ని నిర్మించి ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారని వారు కొనియాడారు. తమ ఉన్నతికి కన్నవాళ్ళు పడ్డ కష్టానికి కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలంటారు పెద్దలు. అదే బాటలో అబ్దుల్ కరీం పయనిస్తూ తమ తల్లిదండ్రులపై ఉన్న ప్రేమను చాటుకోవడానికి వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వాసంశెట్టి సత్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్ ,గడి గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవలకు రామచంద్రపురం ఆర్డీవో అఖిలకు అవార్డు.కలెక్టర్ మహేష్ కుమార్,ఎస్పీ , రాహుల్ మీనా అవార్డు ప్రదానం

రామచంద్రపురం, నవంబర్ 3 (శ్రీచక్ర)మొంథా తుఫాన్ కారణంగా విధి నిర్వహణలో అంకితం భావంతో ఉత్తమ సేవలు అందించిన రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు ఉత్తమ సేవా అవార్డు దక్కింది. దీంతో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, ఆర్.మహేష్ కుమార్,జాయింట్ కలెక్టర్,టి.నిశాంతి,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, రాహుల్ మీనా చేతుల మీదుగా ఈ అవార్డును ఆర్డీవో దేవరకొండ అఖిల అందుకున్నారు. అలాగే రాయవరం తహశీల్దార్ బి.వి.భాస్కర్,అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల్లో రెవెన్యూ యంత్రాంగం, పోలీసు,అగ్ని మాపక శాఖ,రోడ్లు , భవనాలు, విద్యుత్ , అన్ని శాఖల సిబ్బంది అందరూ సంయుక్తంగా సమన్వయంతో పని చేశారని ఈసందర్భంగా కోనసీమ జిల్లా ఆర్ మహేష్ కుమార్ జిల్లా కలెక్టర్ కితాబునిచ్చారు.




## మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించిన మంత్రి హోం మంత్రికి ప్రజల నుంచి అభినందనల వెల్లువ





పాయకురావుపేట, నవంబరు03(శ్రీ చక్ర ):కష్టమంటే చాలు క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే హోంమంత్రి అనితమ్మ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. యలమంచిలి సమీపంలో రోడ్డుప్రమాదం జరిగింది. అదే సమయంలో విశాఖపట్నం నుంచి నక్కపల్లి వెళ్తున్న అనితమ్మ ఘటన చూసి చలించిపోయారు. కాన్వాయ్ ఆపి స్వయంగా వారిని కాపాడేందుకు శ్రమించారు. క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు దగ్గరుండి వాహనాల్లో వారిని యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. స్వయంగా క్షతగాత్రులకు సాయం చేస్తూ వారిని అంబులెన్సుల్లోకి ఎక్కించడమే కాకుండా సిబ్బందికి సూచనలిస్తూ వారిని వేగంగా ఆస్పత్రికి తరలించారు. వెంటనే యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. దగ్గరుండి మరీ వారి వైద్యసేవలను పరిశీలించారు. అమ్మలా మారి వారికి సపర్యలు చేస్తూ.. వారిలో ధైర్యం నింపారు. ఓ సామాన్య మహిళలా మారి గాయపడిన వారికి సపర్యలు చేస్తూ, వారిని ఓదారుస్తూ నిలబడిన హోంమంత్రిని చూసి ప్రజలు నాయకురాలంటే ఇలా ఉండాలి అని అభనందిస్తున్నారు.

## రోడ్ ప్రమాదం లో వ్యక్తి మృతి

జీలుగుమిల్లి నవంబర్ 03 (శ్రీ చక్ర) ఆగి ఉన్న లారీని ద్వి చక్ర వాహనం ఢీ కొట్టిన ఘటన లో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలం లోని రమణక్కపేట సమీపం లో జాతీయ రహదారి పై సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి నుంచి ఒక వ్యక్తి ద్వి చక్ర వాహనం పై వస్తు రమణక్కపేట సమీపం లో ఆగి ఉన్న లారీ నీ ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అతని తలకి తీవ్ర గాయం కావడం తో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి సంబంధించి వివరాలు సేకరిస్తున్నారు. కాగ మృతి చెందిన వ్యక్తి కోయిదా నిర్వాసిత కాలనీకి చెందిన కె. రవి (31) గా స్థానికులు చెబుతున్నారు....



# దివంగత ఎన్టీఆర్ యుగ పురుషుడు

### తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్

రామచంద్రపురం, నవంబర్ 3 (శ్రీచక్ర) స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని మంత్రి సుభాష్ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, దివంగత ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు.





ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుముడింప చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల అవసరం.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వానంశెట్టి సుభాష్

### ముగిసిన బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు. మహిళల్లో ప్రథమ రామచంద్రపురం ,ద్వితీయ పిఠాపురం.పురుషుల్లో ప్రథమ రామచంద్రపురం ,ద్వితీయ డీఎస్ ఎ కాకినాడ.విజేతలకు రామచంద్రపురంలో నాలుగు నుండి ఆరు వరకు కోచింగ్.

రామచంద్రపురం, నవంబర్ 3 (శ్రీచక్ర) విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు ఎంతైనా అవసరమని అలాంటి క్రీడలు పట్ల ప్రతి విద్యార్థి ఆసక్తి చూపి విజేతలై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోషియేషన్ అధ్యర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బాస్కెట్బాల్ అసోషియేషన్ శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగాణం నందు కీ?శే? శ్రీమతి గన్నమని భానుమతి మెమోరియల్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బాస్కెట్బాల్ చాంపియన్షిప్ మహిళా, పురుషులు పోటిలు మూడురోజుల పాటు నిర్వహించారు.ఇందులో మహిళా విభాగంలో రామచంద్రపురం జట్టు ప్రథమ స్థానం ,ద్వితీయ స్థానం పిఠపురం, తృతీయస్థానం డి.యస్.ఎ కాకినాడ, నాల్గవ స్థానం అమలాపురం, సాధించిన పురుషుల విభాగంలో మొదటిస్థానం రామచంద్రపురం, ద్వితీయ స్థానం డి.యస్.ఎ కాకినాడ, తృతీయస్థానం సి.బి.సి రాజమండ్రి, నాల్గవ





స్థానం గొల్లల మామిడాడ జట్లు గెలుపొందారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జట్లు పురుషులు , మహిళలలను ఎంపిక చేసారు. ఈ ఎంపిక చేసిన జట్లుఈనెల ది. 07 వ తేది నుండి 10 వ తేది వరకు విశాఖపట్నంలో జరుగు 11వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల పోటిలలో పాల్గొంటారు. ఇక్కడ ప్రాంగణంలో గెలుపొందిన జట్లుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన సత్యం , ద్రాక్షారామం మర్కేటింగ్ కమిటి చైర్మన్ అక్కల రిష్వంతాయ్, డా?సి.హెచ్. రామరావు, డా?కె.వి. సతీష్ కుమార్, ఎమ్.ఇ.ఒ టి. వీర్రాఘవరెడ్డి, యస్.కె.పి.పి. ట్రాస్ట్ చైర్మన్ సలాది వెంకప్పనాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ జి.చక్రవర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సెక్రటరీ బి.మాణిక్యాలరావు, అసోషియేషన్ సభ్యులు తోపాటు పట్టణ ప్రముఖలు తదితరులు పాల్గొన్నారు, ఎంపిక అయిన జిల్లాజట్లకు 4 నుండి 6 వరకూ రామచంద్రపురం శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడాప్రాగణంలో బాస్కెట్బాల్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని జనరల్ సెక్రెటరీ చక్రవర్తి సందర్భంగా పేర్కొన్నారు.

## ఆలయాల వద్ద పటిష్ట భద్రత .గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్.

కాజులూరు , నవంబర్ 3 (శ్రీచక్ర) కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు రద్దీ దృష్ట్యా కాజులూరు మండల పరిధిలో పలు చోట్ల ఆలయాల వద్ద ఏర్పాటు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు గొల్లపాలెం మోహన్ కుమార్ తెలిపారు . ఈమేరకు సోమవారం ఆయన ఈవిషయాన్ని తెలియజేశారు మండలంలో గల పలు శైవ క్షేత్రాలు వద్ద జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఎటువంటి అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలల్లో బాగంగా ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఆలయాల వద్ద జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య ఆదేశాల మేరకు కార్తిక మాస పర్వదినాలను పురస్కంచుకుని ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు .దీంతో పాటు ఇటీవల గ్రామాల్లో చోరీ సంఘటనలు జరుగుతుండడంతో కొన్నిచోట్ల వాహనాలు తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు తారసపడినట్లయితే వారి వివరాలు సేకరించాలని ఎటువంటి ఇబ్బందులు శివారుల్లో ముఖ్య మైన ప్రాంతాల్లో కెమెరాలు స్థానికులు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎటువంటి చోరీ సంఘటనలు జరగకుండా ఉంటాయని ఆయన తెలిపారు.



### ఆటో, టాటా మేజిక్ డి ఇద్దరు వ్యక్తులు మృతిఆరు గురికి తీవ్ర గాయాలు

యలమంచిలి, నవంబరు 03(శ్రీ చక్ర)సోమవారం 10.30 గం.. ల సమయంలో ప్రేమసమాజం ఎదురుగా, కొక్కిరపల్లి గ్రామానికి ధగగరలో గల హైవే వద్ద ఏపీ 39వీబీ 2429 నెంబర్ గల ఆటో ని ఏపీ 39జీఎక్స్ 3891 నెంబర్ గల టాటా మాజిక్ అతివేగంగా వెనుక నుండి గుద్దడం వలన ఆటో లో ప్రయాణిస్తున్న 8 మందిలో ఇద్దరు వ్యక్తులు అనగా గొంది పెంటయ్య(56)తీడ గ్రామం, కశింకోట మండలం, మరియు బాదంపూడి లక్ష్మి(65)దనిమరెడ్డి స్ట్రీట్, నర్సీపట్నం అను వారులు చనిపోయినారు. టాటా మాజిక్ లో ప్రయాణిస్తున్న 10 మంది ఆటో లో ఉన్న 6 గురు కి ప్రథమ చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి మరోయు మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీ హెచ్ కి తరలించడం అయినది. చనిపోయిన గొంది పెంటయ్య తమ్ముడు అయిన గొంది మాణిక్యం సోమవారం మధ్యాహ్నం 12.00 గం.. లకు రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేసుకుని ఎస్సై ఉపేంద్ర దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## సాంబమూర్తి శూలాల మహోత్సవం?శాంతియుత నిర్వహణకు పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



మునగపాక, నవంబర్ 3(శ్రీ చక్ర):మునగపాక మండలంలోని శాంబమూర్తి స్వామివారి శూలాల మహోత్సవం ప్రశాంతంగా, భక్తి పరవశంలో జరిగేలా పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు మరియు సిబ్బంది సమన్వయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ సోమవారం తెలిపారు.సాంబమూర్తి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ , ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలను విస్తృతంగా చేపట్టారు.”శూలాల ప్రదర్శన సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు” అని ఎస్పీ గారు తెలిపారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులు సహకరించాలని కోరారు

## జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు చెస్ పోటీకి ఎంపిక



మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం ఒంగోలులోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి ఐదు డివిజన్ల చీరాల ఒంగోలు కందుకూరు కనిగిరి మార్కాపురం పరిధిలో జరిగినటువంటి చెస్ పోటీలలో మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 9 తరగతి విద్యార్థిని షణ్ముఖి మరియు 8వ తరగతి విద్యార్థిని ప్రహేళిక ఇరువురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలియజేయడ మైనది. 14 సంవత్సరాల లోపు విభాగంలోనూ 17 సంవత్సరాల లోపు విభాగంలోనూ వీరి ఇరువురు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్టుపాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ,ఫిజికల్ డైరెక్టర్ పిన్నిక జాహ్నవి ప్రియ, పి ఈ టి రోహిణి తెలియజేశారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిభ చాటిన గాయం వర్షిత:





మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో తర్లుపాడు మండలం కలుజువ్వాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయం వర్షిత అద్భుత ప్రతిభ కనబరిచింది. ఉప విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో పీఎం తర్లుపాడు మండలం, కలుజువ్వాలపాడు గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాల, 9వ తరగతి విద్యార్థిని అయిన గాయం వర్షిత క్విజ్ పోటీలో మొదటి బహుమతి సాధించింది అంతేకాకుండా మార్కాపురం నియోజకవర్గం తరపున ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకుఎంపికైంది .విద్యార్థినిఅభినందించిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులునియోజ కవర్గం స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థిని గాయం వర్షితను ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ మరియు పాఠశాలఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని ప్రతిభ పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాస రెడ్డి, మార్కాపురం మండల విద్యా శాఖ అధికారులు, అలాగే తర్లుపాడు, కొనకలమిట్ల, పొదిలి మండలాల విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రాణాంగంలో మొక్కలు నాటిన రెడ్డి సేవ సంఘం నాయకులు

మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి సహకారంతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు. వారి చేతుల మీదుగా ప్రాణాంగంలో 50 మొక్కలు నాటకం జరిగింది ఈ సందర్భంగా మాలపాటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాల్సిన బాధ్యత ఉందిని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ కరీంనగర్ మరియు మానవతా సేవ సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి ఒక మొక్కను నాటాలని అప్పుడే పర్యావరణం నికి కాపాడిన వాళ్ళము అవుతామని ఈ సందర్భంగా అన్నారు పాల్గొన్నవారు పాల్గొ కర్ణ నరసింహారెడ్డి వెన్న వెంకట్ రెడ్డి తిరుపతి రెడ్డి రాంరెడ్డి కుందూరు రమణారెడ్డి గుంటక భాస్కర్ రెడ్డి కందుల లక్ష్మారెడ్డి చదలవాడ రామిరెడ్డి దుగ్గెంపూడి జయరాం రెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసులు నిర్వహించిన ఓపెన్ హౌస్ ను ప్రారంభించిన: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





అనకాపల్లి, నవంబర్ 03(శ్రీ చక్ర):పోలీసు అమరవీరులు విధి నిర్వహణలో చూపిన త్యాగాలకు నివాళులర్పిస్తూ, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో భాగంగా,సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “పోలీసులు సమాజ రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను ధారపోసిన మహానుభావులు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులకు పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలు, పరికరాల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం,” అని పేర్కొన్నారు.పోలీసు శాఖపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలు, శిక్షణ, క్రమశిక్షణల ప్రాధాన్యతపై అవగాహన ఏర్పడుతుందన్నారు. “పోలిసు శాఖ ప్రజల సేవకే అని యువత గుర్తించాలి. భవిష్యత్తులో పోలీసులు కావాలనుకునే ప్రతిభావంతులు ముందుకు రావాలి,” అని జిల్లా ఎస్పీ వివరించారు.ఆయుధాలు పరికరాలు ఏకె-47, పిస్టల్ గ్లోక్-17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రెనేడ్ తదితరాలుభద్రతా పరికరాలు రైట్ గేర్ సెట్స్, బాంబ్ డిఫ్యూజల్ పరికరాలు, నైట్ విజన్, సెర్చ్ మెటల్ డిటెక్టర్లు కమ్యూనికేషన్ పరికరాలైనా శాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్స్, రోబో సూట్ డాగ్ స్క్వాడ్ కు చెందిన బన్నీ (మత్తు పదార్థ గుర్తింపు), రియో (ట్రాకింగ్), లక్కీ (మందు పాతర గుర్తింపు)ఫింగర్ ప్రింట్ మరియు క్లూస్ టీం నేరస్థల పరిశోధనలో సాక్ష్యధారల సేకరణ పద్ధతులు విద్యార్థులు ఆసక్తిగా పరికరాలను పరిశీలించి, పోలీసు విభాగం పనితీరుపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు. భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, రామకృష్ణరావు, మన్మధరావు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ విజయ, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశసివిల్ పబ్లిక్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షునిగా మహబూబ్ వలి



మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన డాక్టర్ షేక్ మహబూబ్ వలి. వై ఎస్ ఎస ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి. డాక్టర్ షేక్ మహబూబ్ వలి చేస్తున్నా సమాజ సేవలను గుర్తించి సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సమస్తవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక నియామక పత్రాన్ని పంపించారు. మీరు చేసే సమాజసేవలో మీ యొక్క దృఢత్వం, మీ నమ్మకం, మాకు అత్యంత ప్రభావితం చేశాయి అందుకు మీరు చేస్తున్న ఈ సేవలకు గమనించి మీకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూమేముసంతోషిస్తున్నాము మరియు హర్షం వ్యక్తం చేస్తున్నాం అని సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థ వారు పేర్కొన్నారు.ఈ నియమకం మీకు సమాజంలో ఒక గౌరవం ఇవ్వడమే కాకుండా మీరు చేసే సేవలను సమాజం గుర్తిస్తుంది మరియు ఒక మంచి సమాజం ఏర్పడాలంటే మీలాంటి సేవలు చేసే వారిని చూసి ఇతరులు ప్రేరణ పొంది ఒక మంచి సమాజం గా ఏర్పడుతుంది. మాకు మీపై నమ్మకం ఉంది మీ యొక్క నేతృత్వంలో రాష్ట్రంలో ఒక మంచి సమాజం ఏర్పడుతుంది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరగబోయేకార్యక్రమంలోమధ్యప్రదేశ్ రాష్ట్ర గౌరవ పురస్కారాన్ని అందుకోనున్నారు ఈ అవార్డును సివిల్ పబ్లిక్ సర్వీస్ వెల్ఫేర్ సమస్త వారు ఎంపిక చేశారు మరియు నియామక పత్రాన్ని డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థవార అందించనున్నారు . మహబూబ్ వలి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సమస్త వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఒక మంచి సమాజం ఏర్పడడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి వార్షికోత్సవం





మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని ఏబీ ఎం. కాంపౌండ్ లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ 28వ సంఘ వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా రాజమండ్రి కి చెందిన సత్య సువార్త రాజు విచ్చేసి ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, ప్రేమ ను బోధించిన యేసు బోధనల ద్వారా మానవాళి అందరినీ మంచి మార్గం వైపు నడిపించాలని అన్నారు. క్రైస్తవ్యం అనేది మతం కాదని ఇది మంచి వైపు ప్రజలను నడిపించే మార్గమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దేవరకొండ సామ్యూల్ , ఉపాధ్యక్షులు గుర్రం ఆర్థర్, కార్యదర్శి పులుకూరి జయరావు స్థానిక సంఘ కాపరి పులుకూరి అమృతేజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దారి వేముల బాబి, భూదాల సతీష్, ఎలకపాటి పోలయ్య, ప్రదీప్, సుజాత , విజయ కుమారి సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజ్యాంగంపై శాసనాలపై అవగాహన కలిగి ఉండాలి

మార్కాపురం నవంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం రాజ్యాంగదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మార్కాపురం నియోజకవర్గ స్థాయి వ్యాసరచన.. వక్తృత్వ ..క్విజ్ పోటీలలో మండలస్థాయి విజేతలుగా నిలిచిన వారికి స్థానిక జిల్లాపరిషత్బాలురఉన్నతపాఠశాల వేదికగా మార్కాపురం డివిజనల్ ఉపవిద్యాశాఖధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల స్థాయి నుండిరాజ్యాంగంపట్ల..శాసనవ్యవస్థ పట్ల.అవగాహన కలిగి ఉండడం మంచిది అని యువతను పాఠశాల స్థాయిలో నుండే తయారు చేసి.ప్రజాస్వామ్యం విలువలను కలిగిన మంచి సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా ఈ పోటీలను. పాఠశాల స్థాయి.. మండల స్థాయి.. నియోజకవర్గ స్థాయిలో వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది అని ఆయా స్థాయిలలో విజేతలుగా నిలిచిన వారు ఈరోజు జరిగిన పోటీలలో పాల్గొన్నారు అని చెప్పారు..ఈ పోటీలలో మొదటి స్థానంలో జి.వర్షిత..జిల్లా పరిషత్ కలజువ్వలపాడు..ద్వితీయ స్థానంలో సి.హెచ్.షారూన్ రాణి.ప్రభుత్వ.బాలికోన్నతపాఠశాల.పొదిలి.. తృతీయ స్థానంలో షేక్. షంషీర్..జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మార్కాపురం విద్యార్థులు విజేతలుగా నిలిచారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈనెల 26 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి మార్కాపురం నియోజకవర్గం తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు...విజేతలకువిలువైనబహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జడ్పీ బాలురమంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డిమండల విద్యాశాఖ అధికారులు బి.రాం.దాస్.నాయక్. .కె.శర్వాణి..తర్లపాడు ఎం.ఈ.ఓ డి సుజాతయం.సుబ్రమణ్యం .కలజువ్వలపాడుప్రధానోపాధ్యాయులుకె.సత్యనారాయణ.కెగౌతమ్బాబు.టి.హేమలత. దేవి.సైమన్..వీరారెడ్డి. .జి.యల్..రమేష్..సక్రునాయక్..ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోచెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి



మార్కాపురం. నవంబర్ 3 చక్రమార్కాపురం..జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 4 న నిర్వహించనున్న మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను ఘనంగా నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ పిలుపునిచ్చారు. విద్యార్థుల్లోనీ సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ సంబరాలు దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మాజీ నాయకులు మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి సీతారామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్సు పట్ల అభిరుచిని పెంచి, వారిని శాస్త్రీయ దృక్పథంతో ఉన్నత స్థాయిలో నిలబెట్టేలా చెకుముకి సైన్సుంబరాలునిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి. శరత్ మాట్లాడుతూవిద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారయ్యే దిశగా సైన్స్ సంబరాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నవంబర్ 4 న నిర్వహించే మండల స్థాయి సైన్స్ సంబరాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు యు. వెంకట్రావ్, జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వరరావు, ఆర్. విప్లవ కుమార్, జె శేఖర్, కె ప్రభాకర్, వై రమేష్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సతీమణి



మార్కాపురం నంబర్ 3 శ్రీ చక్రమార్కాపురం అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో జాయిన్ అయి చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితి బాగాలేక గౌరవ. మార్కాపురంశాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి ని కలిసి సీఎం సహాయ నిధికి అప్లైచేసినమీదటఈరోజుమార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి వసంత లక్ష్మి వారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను కొనకనమిట్ల మండలంలో వారు స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి అందజేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.సీఎంసహాయనిధి చెక్కులుపొందినవారిల ో.కొనకనమిట్ల మండలం1.వరికూటిశ్రీనివాసులరెడ్డి (ఇరసలగుండం) గారికి 25,000 రూపాయలు.2. వెలుతుర్ల పెద్ద యోగయ్య (ఇరసలగుండం) కి 20,000రూపాయలు.3.చెన్నబోయిన గురమ్మ (వద్దిమడుగు) గారికి 53,000 రూపాయలు. 4. ఏరువ శ్రీను (వద్దిమడుగు) కి 40,350 రూపాయలు. 5. గాయం అంజలి (రేగుమానుపల్లి) గారికి 20,464 రూపాయలు. 6. దిరిశల బ్రాహ్మిని (సిద్ధవరం)గకి50,759రూపాయలు 7. కుర్రనరసింహులు(చిన్నారికట్ల) గారికి 87,226 రూపాయలు. 8. ఆవులమంద చెన్నమ్మ (పాతపాడు) గారికి 42,450 రూపాయలు.9. యర్రగొల్ల జ్యోతి బ్రహ్మ ఆదిత్య(తువ్వపాడు) గకి 18,000 రూపాయలు. 10. తువ్వపాటిమల్లికార్జున(తువ్వపాడు) గారికి 33,084 రూపాయలు. 11. వేము సౌరయ్య (నాగంపల్లి) గారికి 20,227 రూపాయలు.12. తోలుచూరి కుమారి (కొనకనమిట్ల) కి 26,218 రూపాయలు. అందజేయడంజరిగిందిముఖ్యమంత్రి సాయి నిధి కింద అందజేసిన సొమ్ము.మొత్తం:- 4,36,778 రూపాయలు అందజేయడం జరిగింది

# బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!



బోటి కూర ఒక సంప్రదాయ వంటకం, ఇది గొర్రె లేదా మేక జీర్ణాశయం (పేగులు) నుండి తయారు చేయబడుతుంది. ఇది భారతదేశంతో పాటు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఒక రుచికరమైన వంటకంగా ఆనందిస్తారు. ఈ కూర అంటే కొంతమంది లొట్టలేసుకుంటూ తినేస్తారు. బోటి కూర రుచికి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పోషక విలువలు: బోటి కూర ప్రోటీన్లు, విటమిన్లు , ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది ముఖ్యంగా విటమిన్ బి12, ఐరన్, జింక్ , సెలీనియం యొక్క మంచి మూలం. దీనిలోని అధిక ప్రోటీన్ కణజాలాల నిర్మాణం , మరమ్మత్తుకు సహాయపడుతుంది. అంతే కాకుండా దీనిలోని విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, నరాల పనితీరుకు, డిఎన్ఎ సంశ్లేషణకు చాలా అవసరం. బోటిలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేయడానికి తోడ్పడుతుంది. దీనిలోని జింక్ రోగనిరోధక పనితీరు, గాయం నయం చేయడం, కణాల పెరుగుదలకు తోడ్పడుతుంది. ఇది ఒక యాంటీఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. థైరాయిడ్ పనితీరుకు కూడా ఇది అవసరం. “నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయోచ్చో తెలుసా?” ఆరోగ్య ప్రయోజనాలు: బోటి కూర అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వాటిలో ప్రధానంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలో జింక్ , సెలీనియం సమృద్ధిగా ఉండటం వలన, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బోటిలో ఐరన్ గొప్ప కంటెంట్ రక్తహీనతను నివారించడానికి , చికిత్స చేయడానికి తోడ్పడుతుంది. విటమిన్ బి12 నరాల పనితీరుకు చాలా అవసరం . బోటి ఈ విటమిన్ యొక్క మంచి మూలం . దీనిలోని ప్రోటీన్ , ఐరన్ సమృద్ధిగా ఉండటం వలన, ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. బోటిలో ప్రోటీన్ సమృద్ధిగా ఉండటం వలన, ఇది కండరాల పెరుగుదల , మరమ్మత్తుకు సహాయపడుతుంది. బోటిలో ఉండే విటమిన్ డి , ఖనిజాలు ఎముకలను బలపరుస్తాయి. “ ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?” ఖనీలివతీవట ఃఎ ముగ్గురు పిల్లల తల్లితో ఎస్సై కామకలాపాలు..! । 5 జాగ్రత్తలు: బోటి కూర రుచికరమైన, పోషకమైన వంటకం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. దీనిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది, కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు దీనిని మితంగా తీసుకోవాలి. దీనిని వండడానికి ముందు బాగా శుభ్రం చేసుకోవాలి, లేకపోతే ఇది ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఏదైనా ఆహారం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. బోటి కూరను కూడా మితంగా తీసుకోవాలి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, బోటి కూరను తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# గుడ్డులోని పచ్చసొనను పక్కన పెట్టేస్తున్నారా?..

గుడ్డు పోషక విలువలతో నిండిన ఆహారం. ఇది ప్రోటీన్, విటమిన్ ః12, విటమిన్ ఆ, ఇనుము, జింక్, మరియు సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు అందిస్తుంది. గుడ్డు తినడం వల్ల శరీరానికి శక్తి పెరుగుతుంది, మేధస్సు తేలికపరుస్తుంది, ఇమ్యూనిటీ మెరుగుపడుతుంది. ఇది కండరాల పెరుగుదలకు సహాయపడటంతో పాటు, చర్మ ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది. గుడ్డు తినే ముందు శుద్ధిగా ఉడకపెట్టడం లేదా పూర్తిగా వండడం మంచిది. గుడ్డులోని పచ్చ సొన పోషకాల గని. అయితే చాలా మంది కొలెస్ట్రాల్ భయంతో పచ్చ సొనను తినడానికి వెనుకాడుతుంటారు, కానీ నిజానికి పచ్చ సొనలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాల నిధి: గుడ్డులోని పచ్చ సొనలో విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ డి, విటమిన్ బి12, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫోలేట్, కోలిన్, లుటీన్, జియాక్సంతిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పచ్చ సొనలో లభిస్తాయి. ంశ్రీబనీ ఖీవజీట “చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?” విటమిన్ డి: ఎముకల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి మరియు కాల్షియం శోషణకు విటమిన్ డి చాలా అవసరం. విటమిన్ బి12: రక్త కణాల ఉత్పత్తికి మరియు నాడీ వ్యవస్థ పనితీరుకు ఇది అవసరం. విటమిన్ ఎ: కంటి చూపుకు, చర్మ ఆరోగ్యానికి మరియు రోగనిరోధక శక్తికి తోడ్పడుతుంది. విటమిన్ ఇ: ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ కె: రక్తం గడ్డకట్టడానికి మరియు ఎముకల ఆరోగ్యానికి అవసరం. ఫోలేట్: కణాల పెరుగుదలకు మరియు అభివృద్ధికి ఇది చాలా ముఖ్యం. కోలిన్: మెదడు అభివృద్ధికి మరియు నాడీ వ్యవస్థ పనితీరుకు అవసరం. లుటీన్, జియాక్సంతిన్: కళ్ళ ఆరోగ్యానికి ముఖ్యమైన కెరోటినాయిడ్లు, వయస్సు సంబంధిత మచ్చల క్షీణత నుండి రక్షిస్తాయి. గుడ్డు పచ్చ సొనతో కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు: ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ “విటమిన్ ఆ ఎంత ఉండాలి? లోపిస్తే ప్రమాదమా?” కంటి ఆరోగ్యం: పచ్చ సొనలో ఉండే లుటీన్ మరియు జియాక్సంతిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి వయస్సు సంబంధిత మచ్చల క్షీణత (ంఓఆ) , కంటి శుక్లాలు వంటి సమస్యల నుండి రక్షిస్తాయి. ఖనీలివతీవట ఃఎ మెదడు అభివృద్ధి: పచ్చ సొనలో కోలిన్ ఉంటుంది, ఇది మెదడు అభివృద్ధికి , జ్ఞాపకశక్తికి చాలా అవసరం. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు కోలిన్ చాలా ముఖ్యం, ఇది శిశువు మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. ఎముకల బలం: పచ్చ సొనలో విటమిన్ డి, విటమిన్ కె , ఫాస్ఫరస్ ఉంటాయి, ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి , ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!” రోగనిరోధక శక్తి: పచ్చ సొనలో విటమిన్ ఎ, విటమిన్ డి , ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి , ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యం: ఒకప్పుడు గుడ్డు పచ్చ సొన కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుందని భావించేవారు, కానీ ఆధునిక పరిశోధనలు గుడ్డులోని కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదని తేల్చాయి. పచ్చ సొనలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు నిర్వహణ: పచ్చ సొనలో ప్రోటీన్, కొవ్వులు ఉంటాయి, ఇవి కడుపు నిండినట్లుగా ఉంచుతాయి . ఆకలిని నియంత్రిస్తాయి, దీని వలన బరువు నిర్వహణకు సహాయపడుతుంది. చర్మం , జుట్టు ఆరోగ్యం: పచ్చ సొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ , ఇతర పోషకాలు ఉంటాయి, ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి తోడ్పడతాయి. గుడ్డు పచ్చ సొనలో కొలెస్ట్రాల్ ఉంటుందనేది నిజం, కానీ ఆహారంలో ఉండే కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని కాలేయం నియంత్రిస్తుంది. ఆహారంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకున్నప్పుడు, కాలేయం కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి, ఆరోగ్యకరమైన వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు తినడం వల్ల ఎటువంటి సమస్య ఉండదు. అయినప్పటికీ, గుండె జబ్బులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. గుడ్డులోని పచ్చ సొన అనేక పోషకాలతో నిండి ఉంది . ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ భయంతో పచ్చ సొనను విస్మరించకుండా, దాని ప్రయోజనాలను పొందడం మంచిది. రోజుకు ఒక గుడ్డు తినడం ఆరోగ్యకరమైన ఆహారంలో ఒక భాగం కావచ్చు. అయితే, మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.



# నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయోచ్చో తెలుసా?





నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి చాలా అవసరం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. నారింజ సాధారణంగా తియ్యగా, కొద్దిగా పుల్లగా ఉంటాయి. అయితే నారింజ విత్తనాలను మనం సాధారణంగా పారేస్తుంటాం. అయితే వీటిల్లోఅనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా? చిన్నవిగా, చేదుగా ఉన్నప్పటికీ, ఈ విత్తనాలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి. ఇవి మీ ఆరోగ్యానికి వివిధ రకాలుగా సహాయపడతాయి. నారింజ విత్తనాల యొక్క కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం..‘ ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?” 1. రోగనిరోధక శక్తి పెంపు: నారింజ విత్తనాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన పోషకం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి చాలా ముఖ్యమైనవి. 2. యాంటీఆక్సిడెంట్లు పుష్కలం “ గుడ్డులోని పచ్చసొనను పక్కన పెట్టేస్తున్నారా?.. “ నారింజ విత్తనాలలో ఫ్లేవనాయిడ్లు , ఇతర పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి, ఇవి క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దోహదం చేస్తాయి. 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: నారింజ విత్తనాలలో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు అవసరం. ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు కదలికలను నియంత్రించడానికి , మంచి గట్ బాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. “బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!” ఖనీలివతీవట ఃఎ ముగ్గురు పిల్లల తల్లితో ఎస్సై కామకలాపాలు.. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి: నారింజ విత్తనాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు , విటమిన్ సి చర్మానికి కూడా మేలు చేస్తాయి. అవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. 5. గుండె ఆరోగ్యానికి మద్దతు : నారింజ విత్తనాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఖనిజం. పొటాషియం గుండె ఆరోగ్యానికి, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడానికి కూడా ముఖ్యం. 6. క్యాన్సర్ నివారణ: కొన్ని అధ్యయనాలు నారింజ విత్తనాలలో ఉండే సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయని సూచిస్తున్నాయి. అయితే, ఈ దిశగా మరిన్ని పరిశోధనలు అవసరం. 7. బరువు నిర్వహణకు సహాయపడతాయి: నారింజ విత్తనాలలో ఫైబర్ , ప్రోటీన్ ఉంటాయి, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీరు తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నారింజ విత్తనాలను ఎలా ఉపయోగించాలి: నారింజలను తినేటప్పుడు విత్తనాలను నమలండి. విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి స్మూతీలు, జ్యూస్‌లు లేదా పెరుగులో కలుపుకోవచ్చు. నారింజ విత్తనాల నూనెను కూడా ఉపయోగించవచ్చు. గమనిక: నారింజ విత్తనాలను మితంగా తీసుకోవడం మంచిది. అధికంగా తీసుకుంటే కడుపు నొప్పి లేదా ఇతర జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్యల కోసం వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# బీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలుంటే మెంతులు అస్సలు తినొద్దు.. డేంజర్!




చాలామంది మెంతులు తినడం ఆరోగ్యం అని భావిస్తారు. మెంతులు తినడం వల్ల నానబెట్టుకున్న మెంతుల నీళ్లు తాగడం వల్ల మన రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గి డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుందని చెబుతారు. అయితే మెంతులు తినడం అందరికీ మంచిది కాదని కూడా హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మెంతులతో ఆరోగ్యం మెంతులు మనకు ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయో అతిగా తింటే అంతే అనారోగ్య సమస్యలకు కూడా కారణం అవుతాయి. మెంతులు శరీరంలోని చక్కర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని చాలామంది ప్రతిరోజూ ఉదయం మెంతుల గింజలను నానబెట్టిన నీళ్లను తాగుతూ ఉంటారు. “చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?” మెంతులలో పోషకాలు పుష్కలం మెంతులలో ఫైబర్, ప్రొటీన్, కొవ్వు, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. మెంతులు కడుపు సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులను ముఖ్యంగా డయాబెటిస్ ను తగ్గిస్తాయి. అయితే మెంతులు కేవలం చక్కెర తగ్గించడానికి ఉపయోగపడినా, ఇదే సమయంలో శరీరంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. వీరు మెంతులు తీసుకోకూడదు అధిక రక్తపోటు ఉన్నవారికి మెంతులు తీసుకోవటం మంచిది కాదు. మెంతులు తీసుకోవడం వల్ల మన బీపీ పెరుగుతుంది. అధిక రక్త పోటుతో బాధపడేవారు మెంతులు తీసుకోకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. మెంతులు ఎక్కువగా తీసుకునే వారిలో శ్వాసకోశ సమస్యలు కూడా పెరుగుతాయి. మెంతులు ఎక్కువగా తింటే ఈ అనారోగ్య సమస్యలు మెంతులు ఊపిరితిత్తులకు హానిచేస్తాయి. మెంతులు ఎక్కువగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదు. ఇక గర్భిణీ స్త్రీలు కూడా మెంతులు తీసుకోవడం మానుకోవాలి. గర్భధారణ సమయంలో మెంతులను తీసుకుంటే జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. మెంతులు ఎక్కువగా తినటం వలన వాంతులు, విరేచనాలు,కడుపు ఉబ్బరం, తల తిరగటం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. “వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?” మెంతులు తినే విషయంలో జాగ్రత్త మెంతులు ఎక్కువగా తీసుకునే వారిలో మూత్రం దుర్వాసన వస్తుంది. కనుక మెంతులు తీసుకునేవారు ఈ విషయాలను జాగ్రత్తగా గుర్తుంచుకొని పరిమితంగా తీసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా వీలైతే ఒక ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించి వారి సూచనల మేరకు తీసుకుంటే మంచిది. ఇకపైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మెంతులు విషంతో సమానం .. అందుకే వీరు తినకుండా ఉంటే మంచిది.

# మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారో తెలుసా...?



మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారనేది జవాబు చెప్పడం కాస్త కష్టమే. ప్రతి మహిళ తనకు తానే ప్రత్యేకమైనది. వారికి వారికి ఇష్టాలు, అభిరుచులు, జీవనశైలి భిన్నంగా ఉంటాయి. అందుకే ఒంటరిగా ఉన్నప్పుడు వారు చేసే పనులు కూడా వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. అయితే సాధారణంగా మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు చేసే కొన్ని పనులు ఎలా ఉంటాయెూ తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. తమ గురించి, తమ జీవితం గురించి లోతుగా ఆలోచించడానికి ఇది మంచి సమయం. పాటలు పాడటం, కొత్త భాష నేర్చుకోవడం, వంట చేయడం వంటి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. పెయింటింగ్, రాయడం, డ్యాన్స్ చేయడం వంటి తమకు ఇష్టమైన హాబీలను అనుసరిస్తారు. పుస్తకాలు, మ్యాగజైన్లు చదివి తమ జ్ఞానాన్ని పెంచుకుంటారు. ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామం చేస్తారు. యోగా, వాకింగ్, జిమ్ వంటివి చేయవచ్చు.ఫోన్‌లో మాట్లాడటం, సోషల్ మీడియా ద్వారా కనెక్ట్ అవ్వడం చేస్తారు. ఫేషియల్స్ చేయడం, బాత్ తీసుకోవడం, మసాజ్ చేయించుకోవడం వంటివి చేసి తమను తాము ప్రేమించుకుంటారు. ’ ప్రకృతిలోకి వెళ్లడం, కొత్త ప్రదేశాలను చూడడం చేస్తారు.వంట చేయడం నేర్చుకోవడం లేదా కొత్త రెస్టారెంట్లను ప్రయత్నించడం చేస్తారు. పెయింటింగ్, రాయడం, ఫోటోగ్రఫీ వంటి సృజనాత్మక పనులు చేస్తారు. మహిళలు ఒంటరిగా ఉండటం అనేది ఒక బలహీనత కాదు, బదులుగా ఒక అవకాశం. ఈ సమయాన్ని తమను తాము అర్థం చేసుకోవడానికి, వ్యక్తిగతంగా పెరగడానికి ఉపయోగించుకోవచ్చు.మొత్తం మీద, మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ఏం చేస్తారు అనే ప్రశ్నకు ఒకే జవాబు లేదు. ప్రతి మహిళ తనకు తానే ప్రత్యేకమైనది. వారు తమకు నచ్చిన విధంగా తమ జీవితాన్ని గడపవచ్చు.





# శివగామిని కొత్త అవతార్‌కి మార్చిన వర్మ..!

రామ్ గోపాల్ వర్మ నుంచి సినిమా వస్తుందంటే ఒకప్పుడు ఉన్నంత ఉత్సాహం, ఆసక్తి ఇప్పుడు లేదు అని చెప్పక తప్పదు. ఆయన సినిమాల మేకింగ్ పై ఆసక్తి తగ్గించడం వల్లే ప్రేక్షకులు ఆయన సినిమాల పట్ల ఆసక్తి తగ్గించారు అనేది చాలా మంది అభిప్రాయం. వర్మ శ్రద్ద పెట్టి సినిమాలు తీస్తే ఇప్పటికీ అద్భుతాలను ఆవిష్కరిస్తాడు అంటూ ఆయన అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. కానీ వర్మ ప్రతి సినిమాను సరదాగా ప్రకటిస్తున్నాడు, సీరియస్‌నెస్ లేకుండా రూపొందిస్తున్నాడు, లైట్ మోడ్ అన్నట్లుగా విడుదల చేస్తున్నాడు. దాంతో సినిమాలన్నీ కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి. ఆయన మార్క్ ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేస్తున్న సినిమా ఏంటి అంటే చాలా తక్కువ మంది మాత్రమే చెప్పగలరు. చాలా మంది వర్మ మళ్లీ ఒక సినిమా తీస్తున్నాడా అన్నట్లుగానే మాట్లాడుతారు. వర్మ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా... సాధారణంగా వర్మ ప్రతి సినిమాను కొన్ని నెలల గ్యాప్‌లోనే పూర్తి చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. మనోజ్ బాజ్‌పాయి, జెనీలియా ముఖ్య పాత్రల్లో ఈ సినిమాను వర్మ ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఏదో ఒక అప్‌డేట్‌ను వర్మ ఇచ్చి వార్తల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ జనాలు మాత్రం ఈ సినిమా సైతం వర్మ నుంచి వచ్చిన గత చిత్రాల మాదిరిగానే పేలవంగా ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాను పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ కొందరు మాత్రం ఈ సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించబోతుందని వర్మ స్వయంగా ప్రకటించాడు.! పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాలో... ఒక వైపు బాహుబలి : ది ఎపిక్ థియేటర్‌లలో ఉంది, దాంతో శివగామి గురించి మరోసారి చర్చ జరుగుతోంది. వెండితెరపై శివగామిగా రమ్యకృష్ణను అలా చూస్తూ ఉంటే చూపు తిప్పలేక పోతున్నామని, రాజమతలు ఉంటే ఇలాగే ఉంటారా అన్నట్లుగా రమ్యకృష్ణ నటించిందని ఈ జనరేషన్ ప్రేక్షకులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ శివగామిని వెండి తెరపై చూస్తున్నారు. రాజమాతగా రమ్యకృష్ణను వెండితెరపై చూసిన వారు ఇప్పుడు వర్మ షేర్ చేసిన ఆమె పోస్టర్ చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. బి గ్రేడ్ పాత్ర అన్నట్లుగా ఆమె ఫోజ్ ఉందని, శివగామి వంటి పాత్రను వేసిన రమ్యకృష్ణకు ఇలాంటి పాత్ర చేయాల్సిన అవసరం ఏంటో అంటూ చాలా మంది విమర్శిస్తున్నారు. అయితే రమ్యకృష్ణ పాత్రల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. ఆమె నటనకు ఆస్కారం ఉన్న పాత్ర కావడం వల్లే ఇలాంటి పాత్రను ఎంపిక చేసుకుని ఉంటారు అనేది కొందరి మాట. వర్మ సినిమాలో రమ్యకృష్ణ ప్రధాన పాత్రలో... రమ్యకృష్ణను ఈ మధ్య కాలంలో చూడని విధంగా వర్మ చూపించడంతో అంతా కూడా షాక్ అవుతున్నారు. సినిమాలో మొదట ఆమెను భూత్ గా చూపిస్తాడేమో అని అనుకున్నారు. కానీ ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ ద్వార పోలీస్ స్టేషన్ మే భూత్ లో రమ్యకృష్ణ దెయ్యం కాదు అని క్లారిటీ ఇచ్చాడు. దాంతో ఆమె నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తూ ఉండవచ్చు అంటున్నారు. సినిమా కథ గురించి, వర్మ తీసుకున్న పాయింట్ గురించి తెలిసిన కొందరు ప్రేక్షకులు సినిమా ఎప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హిందీలో రూపొందిన ఈ సినిమాను తెలుగులోనూ డబ్ చేసి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. రమ్యకృష్ణ నటించడంతో తెలుగు, తమిళంలో సినిమాకు బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దానికి తగ్గట్లుగా సినిమా ఉంటే బాగుండు అని వర్మ అభిమానులు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా అనేది చూడాలి.





# ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్..




రష్మిక మందన్న.. ప్రస్తుతం ఈమె దూకుడు చూస్తుంటే ఎంతటి వారికైనా ఆశ్చర్యం వేయక మానదు. వరుస పెట్టి సినిమాలు ప్రకటిస్తూ.. ఆ సినిమాలతో వందల కోట్ల క్లబ్లో చేరుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఏ హీరోకి కానీ ఏ హీరోయిన్ కి కానీ సాధ్యం కానీ రికార్డులను క్రియేట్ చేస్తూ అతి చిన్న వయసులోనే "ఇండియన్ బాక్స్ ఆఫీస్ గోల్డెన్ లెగ్" గా పేరు దక్కించుకుంది రష్మిక మందన్న. తన నటనతో కమర్షియల్ సక్సెస్ లు అందుకోవడమే కాకుండా అద్భుతమైన పాత్రల ఎంపికతో తనకంటూ ఒక అభిరుచిని ఏర్పరచుకుంది. ముఖ్యంగా రష్మిక ఏదైనా పాత్ర చేస్తోంది అంటే కచ్చితంగా అది జనాలలోకి వెళ్తుంది అనే నమ్మకం ఆడియన్స్ లో కూడా పెరిగిపోయింది. అలా తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంది ఈ ముద్దుగుమ్మ ఇదిలా ఉండగా.. ఛలో సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కిరిక్ పార్టీ అనే సినిమాతో తన నటన జీవితాన్ని ఆరంభించింది. ఆ తర్వాత పలు చిత్రాలు చేస్తూ వచ్చిన ఈమెకు సుకుమార్ - అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప సినిమాతో అదృష్టం పట్టుకుంది అని చెప్పాలి. ఆ తర్వాత చేసిన పుష్ప2, యానిమల్, ఛావా, సికందర్, కుబేర, థామా అంటూ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా వందల కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. మరి ఏ సినిమాకు ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయం ఇప్పుడు ఒకసారి చూద్దాం. దేశవ్యాప్తంగా.. పుష్ప సినిమాతో రూ.370 కోట్లు, పుష్ప 2 సినిమాతో రూ.1469.95 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించిన రష్మిక.. ఆ తర్వాత వచ్చిన యానిమల్ సినిమాతో రూ. 556 కోట్లు వసూలు చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది మొదట్లో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ తో కలిసి ఛావా సినిమా చేసిన రష్మిక.. ఈ సినిమాతో దాదాపు 800 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ సరసన సికందర్ మూవీ చేసింది. అయితే ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద సుమారుగా 200 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. ఇక తర్వాత తెలుగులో ధనుష్ - నాగార్జున కలయికలో శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కుబేర సినిమాలో కూడా హీరోయిన్గా నటించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద 130 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. రీసెంట్ గా దీపావళి సందర్భంగా బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలసి థామా సినిమా చేసింది. ఈ సినిమా కూడా సుమారుగా 100 కోట్ల క్లబ్లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక దీన్ని బట్టి చూస్తే పుష్ప సినిమాతో మొదలైన రష్మిక విజయపరంపర వరుస చిత్రాలతో.. 100 కోట్ల క్లబ్లో చేరుతూ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇలా మొత్తంగా 6 చిత్రాలతో వరుసగా 100 కోట్ల క్లబ్లో చేరుతూ డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకుంది రష్మిక మందన్న. ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈమె.. మరొకవైపు మైసా, రెయిన్బో చిత్రాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. ఏది ఏమైనా ఈ వరుస విజయాలు.. కలెక్షన్లను బట్టి చూస్తే రష్మికను ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్ అనడంలో సందేహం లేదని పలువురు కామెంట్లు చేస్తున్నారు.


### డ్రాగన్ డబల్ ట్రీట్.. ఊర మాస్ ఎన్టీఆర్ ఏం చేస్తాడో..?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో డ్రాగన్ సినిమా సెట్స్ మీద ఉంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాకు సంబంధించిన రెండు భారీ షెడ్యూళ్లు ఆల్రెడీ పూర్తయ్యాయి. ఐతే వస్తున్న అవుట్ పుట్ చూసి సినిమా ఫ్యాన్స్ కి ఫీస్ట్ పక్కా అనేలా ఉంటుందట. ఈ సినిమాను ముందు ఒక పార్ట్ గానే తీయాలని అనుకున్న మేకర్స్ ఇప్పుడు రెండు భాగాలుగా ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. సినిమాలో రెండు పార్ట్ లుగా తీసే స్టఫ్ ఉందని అంటున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ తో సలార్.. ప్రశాంత్ నీల్ కె.జి.ఎఫ్ సినిమాను రెండు భాగాలు తీశాడు. ఆ సినిమా పార్ట్ 1 సైలెంట్ గా వచ్చి సూపర్ హిట్ అందుకోగా పార్ట్ 2 పై భారీ హైప్ ఉండగా దానికి తగినట్టుగానే ప్రశాంత్ నీల్ సత్తా చాటాడు. ఇక ఆ నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ తో సలార్ సినిమా తీశాడు ప్రశాంత్ నీల్. ఐతే సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ కూడా ఫ్యాన్స్ ని మెప్పించింది.

# అనిల్ స్పీడు చూసి ఆశ్చర్యపోవాల్సిందే!

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి హీరోగా హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మన శంకరవరప్రసాద్ గారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. చిరూ టైమింగ్ కు అనిల్ రావిపూడి రైటింగ్, దానికి వెంకటేష్ కూడా తోడైతే ఆ కాంబినేషన్ ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక అసలు విషయానికొస్తే తెలుగు సినిమా స్థాయి విపరీతంగా పెరిగిన నేపథ్యంలో స్టార్ హీరోలు చేసే ప్రతీ సినిమాకీ ఎంతో టైమ్ పడుతూ వస్తుంది. ఏళ్లకు ఏళ్లు సినిమాలు సెట్స్ లోనే ఉంటున్నాయి. కానీ అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేసే ఏ హీరో అయినా సరే తన సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది. సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లడమే ఆలస్యం ఎంతో వేగంగా సినిమాలను పూర్తి చేస్తారు అనిల్ రావిపూడి. ఇప్పుడు మన శంకరవరప్రసాద్ గారు సినిమాను కూడా అనిల్ అంతే వేగంగా పూర్తి చేస్తున్నారు. ఉగాదికి పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ ను జరుపుకుంటుంది. అందులో భాగంగానే ఆల్రెడీ ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ ఆల్మోస్ట్ పూర్తైనట్టు సమాచారం. మన శంకరవరప్రసాద్ గారు సినిమా షూటింగ్ కు సంబంధించి ఇప్పుడో అప్డేట్ తెలుస్తోంది. మరో రెండు పాటలు, రెండు ఫైట్స్ సీక్వెన్స్ లు మినహా మన శంకరవరప్రసాద్ గారు షూటింగ్ మొత్తం పూర్తైందని తెలుస్తోంది. ఆ రెండు సాంగ్స్ లో ఓ సాంగ్ చిరంజీవి, వెంకటేష్ పై తెరకెక్కనున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**